క్రైస్త సిద్ధాంతములు

684

857

వేంకటేశ్వర్లు

శ్రీరస్తు.

శ్రీకృష్ణసిద్ధాంతము.

ద్వితీయ భాగము

ఇది

గంగవరపు పట్టాభిరామ శర్మచే

రచియింపఁబడి

మ॥రా॥రా॥శ్రీ కొమ్మూరు పుల్లయ్యగారి

స్వకీయ

శ్రీకన్యకాపరమేశ్వరీ ముద్రాక్షరశాలయందు

ముద్రింపించి ప్రచురింపఁబడియె.


బాపట్ల.

Bapatla

1912.









ఓం.

శ్రీకృష్ణ జగద్గురవేనమః.

శ్రీకృష్ణసిద్ధాంతము.

ద్వితీయ భాగము.

—:(o):—

శ్రీకృష్ణం దేవకీపుత్రం । వ్యాసం సత్యవతీసుతం । గాంగేయ మర్జునం మత్వా । పునర్గ్రంథ ముపక్రమే॥

ఈద్వితీయభాగముచే పూర్వోక్త ప్రథమభాగమును వివరింపుచున్నాడను.

(ఓంకార విచారణ.)

ఓమిత్యేకాక్షరంబ్రహ్మ ఇత్యాది శ్రుతులచే జెప్పబడుబ్రహ్మము సృష్టికిపూర్వము అద్వితీయముగానుండెను. అట్టిబ్రహ్మ

ము స్మృత్యాది ధర్మసంస్థాపనార్థముగా బ్రహ్మ, విష్ణు, మహేశ్వరాది సంజ్ఞక బ్రాహ్మణవేషంబులు ధరించెను.

శ్రుతి॥ అజాయమానో బహుధా విజాయతే॥

అట్టి బ్రాహ్మణులు బ్రహ్మనిష్ఠాగరిష్ఠులగుటచే ననగా ॥స్మృతి॥ బ్రాహ్మణానాం బ్రహ్మహవిర్బ్రహ్మాగ్నౌ బ్రహ్మణాహుతం. ॥శ్రుతి॥ అన్నం బ్రహ్మ ఇహంచ బ్రహ్మ భోక్తాచ బ్రహ్మ ॥శ్రుతి॥ ఓం భూః ఓం భువః ఓగ్ం సువః అనురీతిని సమస్త లౌకిక వైదిక కార్యములం[illegible] గుటచే వర్తించిరి. అట్టిమతము అద్వితీయమతం[illegible] బ్రాహ్మణకులంబని నయింప వచ్చును.

ఈమతము సమస్త బ్రాహ్మణులకు స్మృత్యాదియందు గలిగియుండెను.

నా వెనుక ఈమతస్థులు నివృ[illegible]దంబులచే దేవర్షుల లనియు దేవతలనియు ద్వివిధములుగానుండిరి. దేవర్షులు యోగనిష్ఠ నవలంబించుటచే యోగీంద్ర నామాంతరమును వహించిరి. దేవతలు ఇంద్రచంద్రాది భోగాసక్తులై శ్రౌతక్రతుత్వాది శ్రౌతకర్మనిష్ఠులై యుండుటవలన వైదిక నామాంతరములు వహించిరి.

ఈపూర్వోక్త యోగీంద్రులు కొందరు ప్రణవానుసంధానపరులు కొందరు ప్రణవనాద శ్రవణనిష్ఠులు కొందరు ప్రణవార్థ విచారణపరులు, కొందరు బ్రహ్మసాక్షాత్కారపరులు,

[illegible]ధముగానుండిరి. యోగీంద్రులనగా నియోగులని యర్థాయము.

ఆ వైదికత్వాధికారులునూ కొందరు క్రమాంత స్వాధ్యాయపరులు కొందరు ఘనాంతస్వాధ్యాయపరులు కొందరు వేద త్రయాధ్యయన నిష్ఠులు కొందరు అగ్నిష్టోమాది కర్మనిష్ఠులు యీవిధముగానుండిరి. యీయర్థము నియోగ వైదిక మతస్థులయొక్క మూలపురుషులకే చెల్లినగును.

గీత॥ ద్వౌభూత సర్గాలోకేస్మిన్ దైవఆసుర యేవచ అనునట్లు యీలోకమందు నియోగ వైదిక మతంబులు రెండును మాత్రమె ప్రధమతః గల్గియుండె॥ ఆయనంతరమందు కాలానుసారముగా మతత్రయంబులు షణ్మతంబులు అవైదిక మతంబులు నాస్తికమతంబులు నేటికిన్ని జన్మించుచున్నట్లు జూచుచునాన్నము. యీసమస్తమతంబులునూ ఓంకారము నందె గలుగుచున్నయవి॥ స్మృతి। ఓంకార ప్రభవా వేదాః ఓంకార ప్రభవాస్వరా ఓంకార ప్రభవంసర్వం జగత్స్థావర జంగమం। యిత్యాదులు విచారణీయము.

ఓంకారవిచారణ సంపూర్తి.

శ్రీ వాసుదేవాయనమః

శ్రీవాసుదేవాయనమః అనగా యీవాక్యము శ్రీవాసుదేవ ద్వాదశాక్షరి యొక్క సారాంశము॥

దీని యర్థము వివరించు క్రమంబెట్లనిన.

ఈయది శ్రీః అనియు వాసుదవయనియు ఆయయనియు

మః అనియు నాలుగుపదములు ఇందు [illegible] యన్ని యన్వయము వాసుదేవయనగా పురుషుండని యన్వయము॥ అయయనగా యీసమస్త ప్రపంచమున్నూ అవర మాత్మునికొరకే యున్నదని యన్వయము.

అయపదము చతుర్థ్యర్థమును బోధించును॥

నమః అనగా యెట్లనిన నమః పదము నమః అనియు మఃన అనియు। రెండు వాక్యములు నమఃఅనునది అఖండనమస్సు। మఃన । అనునది సఖండనమస్సు అఖండనమస్సు భగవదుపాసనమును బోధించును । సఖండనమస్సు । వైరాగ్యమును బోధించును॥ యీలాగంటిది వాసు దేవశబ్దార్థము॥

ఇట్టి శబ్దము విష్ణుగాయత్రి ప్రతిపాదితము॥ ఇయ్యాది సర్వవ్యాపకత్వమె దెలుపును॥ అష్టశ్లోకివ్యాఖ్యను జూడు.

అందువలన సర్వము వాసుదేవ స్వరూపమే॥ అన్యము కాదు. అనగా సర్వప్రపంచము శ్రీవాసుదేవుని శరీరంబుగా నుండుననుట॥ అట్టి వాసుదేవుండే । సురాసురవిలక్షణుండు॥ అతంవాసు దేవపుత్రుండున్నూ॥ అట్టియర్థమును యోగీంద్రులెరుంగుదురు॥ అసురులకగమ్యము॥ రాక్షసులకు చెప్పనేరాదు॥ యీవాసుదేవుండు । సర్వశరీరకత్వముచే నుండినపుడు ఇతనికి ప్రకృతి శరీరంబై యుండును । ఇట్టి ప్రకృతియె త్రిగుణాత్మక యను నామాంతరమును వహించి ద్వివిధముగా నుండును॥ యెట్లనిన । పరాప్రకృతియనియు అపరాప్రకృతి యనియు పరాప్రకృతియన జీవస్వరూపము॥ ఇయ్యదిజ్ఞానానందాదిగుణ విసిష్ఠముగానుండి దేహాధారణావశంబున । కిం

శ్రీకృష్ణసిద్ధాంతము

యుండుదును అవరావ్ర్కృతియన దేవాస్వరూపము ఇయ్యాది అక్షానసగుణవిసిష్ఠమై చతుర్వింశతి తత్వాత్మకము గానుండును॥ ఈలాగంటి దివ్యకృతిలక్షణము వతత్ప్రకృతివిసిష్ఠుండు శ్రీవాసుదేవుండు ఇటువంటి శ్రీవాసుదేవుండు జగత్త్రయమందునూ నివసించుటవలన ఈప్రపంచకము నిలచి ఉండును గావున అతండే। యోగీంద్రులకు ధ్యానార్హుండు॥ ఆదిత్యాదిపంచాయతనము అప్రాధాన్యము॥స్మృతి॥ వాసనాద్వాసుదేవస్యవాసితంతే జగత్త్రయంసర్వభూతనివాసోసివాసుదేవనమోస్తుతే॥ పంచాయతనమే భోగనిష్ఠ.

యీ శ్రీకృష్ణమతము సర్వోత్తమము మధ్వరామానుజ శంకరమతంబులకు జననస్థానము యిందుకు శ్రీకృష్ణ జగద్గురుండు సిద్ధాంతకర్తయగుటచే మతాంతరంబులు ఎతత్తుల్యంబులు కాజాలవు. మరియు ఇయ్యాది యుపనిషత్సారంబు తెల్లవారెరింగనదియె॥ యిట్టియోగిమతము స్వాంతవృత్తిచే నాశ్రయించుటవలన నియోగిశబ్దవాచ్యులగుదురు. నితరాంయోగి నియోగియని సమాసము. యీనియోగులు కొంతమంది వైదికాచార ప్రవర్తకులుగానున్నా మరికొందరు వైష్ణవాచార ప్రవర్తకులుగానున్నా మరికొందరు లౌకికాచార ప్రవర్తకులుగానున్నా ఉండిసను యోగనిష్ఠనుత్యజంపరేని పూజార్హులగుదురు. ॥గీతలు॥ అపిచేత్సుదురాచారోభజతె మామనన్యభాక్ సాధురేవసమంతవ్య స్సమ్యగ్వ్యవసితోహిసః॥

దురాచారంబనగా వైషమ్య ప్రవర్తనము సదాచారంబ



[illegible]గా సమత్వ పరివర్తనము. ॥గీ॥తెలు॥ [illegible]
శ్లో॥ విద్యావినయసంపన్నే బ్రాహ్మణే గవిహస్తిని శునిచైవ
శ్వపాకేచ పండితా స్సమదర్శినః॥

ఇట్టిసమాజమువారు సహజకర్మము సదోషముగానుండిన నపూర్వాచారంబగుటచే విడువరు. ॥శృతి॥ ధాతాయధాపూర్వమ కల్పయత్. గీ॥తెలు॥ సహజంకర్మ కౌంతేయ సదోషమపినత్యజేత్

ద్రవ్యయజ్ఞముకంటె జ్ఞానయజ్ఞమే శ్రేష్ఠముగా దలంపుదురు. ఊర్ధ్వపుండ్రమునుమార్చి తిర్యక్పుండ్రమును ధరింపరు. యిట్టివారికి త్యాజ్యములు త్రివిధములు అత్యాజ్యములు త్రివిధములు త్యాజ్యములు కామక్రోధలోభరూపములు అత్యాజ్యములు యజ్ఞదానతపోరూపములు. యజ్ఞంబనగా జపయజ్ఞము దానంబనగా అభ్యాగత పూజనము తపస్సనగా సత్యవచనము.

యీ సమస్తులకు గ్రాహ్యము యోగిశబ్దము.

ఉదాహరణ. వ్యాసయోగి, పరాశరయోగి, శుకయోగి, రామయోగి, కృష్ణయోగి.

అగ్రాహ్యము లౌకికము వైదికము.

ఉదాహరణ. లౌకికములు.	రామారావు సుబ్బారావు, పాపరాజు తిమ్మరాజు.
ఉదాహరణ. వైదికములు.	రామశర్మ కృష్ణశర్మ శాస్త్రి, దీక్షితులు వైనులు యిత్యాదులు.

స్వ వి ష య ము .

రామశర్మాహం, కృష్ణశర్మాహం, రామదాసః కృష్ణదాసః.

అన్య విషయము.

శ్రీరామ యోగీంద్రులవారికి నమస్కారము.

శ్రీకృష్ణ యోగీంద్రులవారికి నమస్కారము.

యిట్లు వ్యవహారణీయము.

నామకారణ కాలములు.

నామములు	కాలములు
రామయ్య రంగయ్య	ఉపనయనాత్పూర్వము
రామశర్మ కృష్ణశర్మ	ఉపనయనానంతరము
శివశాస్త్రి శంకరశాస్త్రి	తర్క వ్యాకరణాభ్యాససమయము
రంగావధానులు లింగావధానులు	వేదాధ్యయనకాలము
సోమన్న పాకయాజి రామన్న పాకయాజి	వైశ్వదేవకర్మాచరణసమయము
దీక్షితులు	ఆధానకర్మయందు
సోమయాజీ	అగ్నిష్టోమాచరణమందు
చైనులు	చైనయజ్ఞమందు
హరిదాసు	మోక్షేచ్ఛదశ
యోగిశబ్దము	ఆత్మవిచారణ దశలో
నియోగిశబ్దము	పరమాత్మజ్ఞానమందు
అద్వైతశబ్దము	నిర్గుణభావమందు
అద్వితీయశబ్దము	బ్రహ్మసాక్షాత్కారదశయందు
సంసారిశబ్దము	మూర్ఖదశయందు
రావులు, రాజులు	వ్యవహారదశయందు

యీవిధముగా పురుషులకు నామధారణ మేర్పడెను.

సర్వకాలము శర్మశబ్దమును వ్యవహరింపరాదు

శిష్యలక్షణము

శివప్రసన్నుండు శిశ్రూషాపరుండు విధేయుండు

ఆచార్య లక్షణము

శ్రోత్రియుడు యోగనిష్ఠుడు సత్యబోధకుడు గీర్వాణవిద్యాప్రవీణుండు స్వబంధువు. మతాంతరులు పరిహరణీయులు॥

సారాంశము.

అధ్యాత్మవిచారణ మత్యావశ్యకము కర్మాచరణము యథాశక్తి.

బాహ్యవిషయములు.

౧ రామానుజమతస్థులు చక్రధారణప్రధానులు.

౨ మధ్వమతస్థులు ముద్రాధారణప్రధానులు.

3 శంకరమతస్థులు భస్మధారణప్రధానులు.

౪ శైవమతస్థులు లింగధారణప్రధానులు.

౫ కృష్ణమతస్థులు పూర్వాచారప్రధానులు.

యీకృష్ణమతము సర్వమత శిరోరత్నము. ఇయ్యది మన్మృత మహాకూపంబునం బడియున్నది. దీనిని బరిశోధించుటకు బహుజనసహాయముగా వలసియున్నది. గావున యిందుకు సాధుజనోత్తములు సద్రవ్యముగా సహాయభూతులగుదురుగాత.

ద్వితీయభాగము సంపూర్ణము.

శ్రీకృష్ణసహాయోస్తు.

కౌశికగోత్రః పట్టాభిరామశర్మ శ్రీకృష్ణమత

స్థః యింకొల్లు గ్రామస్థః

కృష్ణా దేశీయః.

10183